**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ డి. వి. ఎస్. సోమయాజులు**

**అప్పీలు సూటు నెం. 67/2018 లోని**
**ఐ.ఏ.నెం.2/2018**

**ఉత్తర్వు:-**

అప్పీలు దాఖలు చేయుటలో, 321, దినముల కాల దోషమును సమీక్షించుటకు కోరుతూ ఈ దరఖాస్తు దాఖలు చేయబడినది.ఎల్.బి.నగర్ వద్ద గల రంగారెడ్డి జిల్లా,IV అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి, ఓ.ఎస్.నెంబర్.623/2009 నందు తేది.14-10-2016లో జారీ చేసిన తీర్పు మరియు డిక్రీ వలన తాను వ్యధితుడైనట్లుగా, దరఖాస్తు దారుడు/ అప్పీలుదారుడు పేర్కొనెను.

2. డిక్రీదారుని ప్రకారముగా, వడ్డీతోపాటుగా రూ.32,82,308/-లుకు అధికారము కల్గియున్నాడు.ఆయన తీర్పు మరియు డిక్రీ వలన అసంతృప్తుడైనట్లు గాను మరియు అందువలన ప్రస్తుత అప్పీలును దాఖలు చేశానని పేర్కొనెను.అఫిడవిట్ యొక్క , పేరా4లో, తీర్పు మరియు డిక్రీ అమలు కొరకు ఇ.పి.నెం.99/2017 దాఖలు చేసినట్లు మరియు ప్రతివాదులు రూ.19,08,675/- ల సొమ్మును చెల్లించినట్లు పేర్కొనబడినది. తరువాత,వ్యవధిలోపల దావాను దాఖలు చేయలేకపోయినట్లు మరియు 321 రోజుల జాప్యమును క్షమించుట కొరకు, ప్రార్ధించెను.

3. ప్రతివాదుల న్యాయవాది హాజరైనారు మరియు పూర్తి వివరములతో కౌంటర్ ను దాఖలు చేసెను. మరియు డిక్రీ దారుడు దావాను చురుకు గానే అనుసరించుచున్నట్లు, మరియు న్యాయస్థానములో హాజరౌతున్నట్లు అందులో పేర్కొనెను.మొత్తము తీర్పును మరియు డిక్రీలు పూర్తి పరిష్కారము నమోదు చేయబడినట్లు మరియు తేది. 14-07-2017 నాడు ఇ. పి. ముగించబడినట్లు,కూడా ప్రత్యేకముగా పేర్కొనబడినది.

జాప్యమునకు ఏ మాత్రము సంతృప్తికరంగా సంజాయిషీ ఇవ్వబడలేదు మరియు, జాప్యమును క్షమించుటకు సరియైన, లేక తగిన వివరణ ఇవ్వబడలేదని కూడా గౌరవ న్యాయవాది పేర్కొనెను.దరఖాస్తు దారుడు/డిక్రీ దారుని గౌరవ న్యాయవాది, అతను ఇ.పి.లో సొమ్మును ఆక్షేపణ తెల్పుతూ తీసుకున్నట్లుగా అప్పుడు, అదనపు కౌంటర్ ను దాఖలు చేసెను.తాను అస్వస్థుడని, మరియు పూర్తి విశ్రాంతి కొరకు సలహా ఇవ్వబడినట్లుగా కూడా పేర్కొనెను. దానికి సాక్ష్యముగా,తన ఆరోగ్యం బాగాలేదని తన వాదనని సమర్ధించుకోవడానికి తేది.23-11-2016, 20-02-2017, 24-07-2017 మరియు 05-11-2017 నాటి వైద్య ధృవీకరణ పత్రములను దాఖలు చేసెను. అఫిడవిట్ లో, వాగ్మూలము నిచ్చినవారు చెప్పిన దానిననుసరించే, ఇరు గౌరవ న్యాయవాదులు వాదించినారు.

4. అఫిడవిట్లను పరిశీలించిన తరువాత, ఇ.పి.నెం.99/2017లో, తేది.14-07-2017నాడు డిక్రీ యొక్క పూర్తి పరిష్కారము, క్రింది కోర్టు రికార్డు చేసియున్నట్లు, ఈ కోర్టు

గమనించినది.కోర్టు నిర్ణీత ఋణగ్రస్తులు 1 మరియు 2లను అదుపులోనికి తీసుకొనుటకు పేర్కొనబడిన దరఖాస్తు దాఖలైనది.క్రింది కోర్టు జారీ చేసిన తేది. 14-07-2017 ఉత్తర్వు, డిక్రీ దారుడు తన న్యాయవాదితో పాటు హాజరైనట్లు స్పష్టముగా గుర్తించినది.కోర్టు నిర్ణీత ఋణగ్రస్తులు 1 మరియు 2 కూడా హాజరైనారు.ఇ.పి. క్లెయిమ్ యొక్క పూర్తి పరిష్కారము కొరకు రూ.19,08,675/-లు మొత్తమును, ఎకౌంట్ కల్గిన వారికి చెల్లుబాటు జరుగునట్లు ద్వారా చెక్కు అతను తీసుకున్నట్లుగా డిక్రీ దారుని న్యాయవాది మెమోను దాఖలు చేసెను.న్యాయస్థానము ఈ క్రింది విధముగా నిర్ణయించినది: “డిక్రీ దారునివాదన వినినాము, మరియు డిక్రీదారుని గౌరవ న్యాయవాది, పూర్తి పరిష్కారమును రికార్డు చేయవాల్సిందిగా సమర్పించినారు.”

ఆ ప్రకారముగా, ఇ.పి.క్లెయిమ్ యొక్క పూర్తి పరిష్కారము రికార్డు చేయబడినది మరియు ఇ.పి. ముగించబడినది.

5. వాగ్మూలము ఇచ్చిన వాని యొక్క అస్వస్తత గురించి, తేదీలు. 23-11-2016, 20-02-2017, 24-07-2017 మరియు 05-11-2017ల వైద్య ధృవీకరణ పత్రములు ఉన్నప్పటికీ, అతను, క్రింది న్యాయస్థానములో, ఇ.పి.ని. చురుకు గానే, అనుసరించుచున్నట్లుగా న్యాయస్థానము గుర్తించినది. వాస్తవముగా క్రింది కోర్టులో ఆయన తేది. 14-07-2017న వ్యక్తిగతంగా హాజరైనాడు. మరియు, పూర్తి పరిష్కారమును రికార్డు చేయవలెనని ఆయన న్యాయవాది మెమో దాఖలు చేసెను.

6. దావాతోపాటుగా, దాఖలు చేసిన సాక్ష్య పత్రములులోని, పేజీ నెం.20లోని తేది లేని ఉత్తరము,ఆయన డిపాజిట్టు చేయబడిన సొమ్మును, ఆక్షేపణ తెల్పుతూ తీసుకొనుటకు సిద్ధముగా ఉన్నట్లుగా తెలియ చేయుచున్నదని, అప్పీలుదారుని గౌరవ న్యాయవాది కూడా పేర్కొనెను.న్యాయవాది లేఖను పంపినట్లుగా, తపాలా రశీదు కూడా, పేజీ నెం.21లో దాఖలు చేయబడినది.

7. ఈ లేఖపై తేది లేనప్పటికీ, మరియు దానినే సరియైనదిగా తీసుకొన్నట్లయితే, డిసెంబర్ 2016లో, ఆపేక్షణ తెల్పుతూ, డిక్రీదారుడు సొమ్మును తీసుకొనుటకు అంగీకరించినాడు.ఆయన కోర్టులో హాజరై ఉండగా, ఆయన తన న్యాయవాది ద్వారా పూర్తి పరిష్కారముగా రికార్డు చేయబడుటను, స్పష్టముగా తెలియ పర్చినాడు.అందువలన, లేఖలోని విషయములు సరియైనవే అయినట్లయితే, సాక్షి యొక్క తదుపరి ప్రవర్తన, ఈ లేఖపై ఆధారపడుట నుండి ఆయనకు హక్కు లేనివానిగా చేయునని, ఈ న్యాయస్థానము యొక్క అభిప్రాయము. దాఖలు చేసిన అదనపు అఫిడవిట్ లో వాదించిన అస్వస్థత ఏదైతే ఉన్నదో అది, కోర్టును హాజరు కాలేనంతగా గానీ లేక దావాను అనుసరించ లేనంతగా లేదని కూడా గుర్తించబడినది.

తీవ్ర వెన్నునొప్పి, నడచుటకు సమస్య మాత్రమే ఉన్నది, మరియు ఈ అస్వస్థత నవంబరు–2016 నుండి నవంబర్–2017 మధ్య కాలములో మాత్రమే ఉన్నట్లుగా ఇది తెలియ

చేయుచున్నదికోర్టుకు హాజరు కావడానికి కాని లేక న్యాయవాదిని సంప్రదించకుండా, ఇది మాత్రము నిరోధించలేదు.గౌరవ సర్వోన్నత న్యాయస్థానముచే పేర్కొనబడిన ఈష భట్టా చర్జీ మరియు మేనేజింగ్ కమిటీ ఆఫ్ రఘునాథ్ పూర్ నాఫార్ అకాడెమీ మరియు ఇతరులు1,లో వెలువరించినట్లుగా, ఆచరణాత్మక విధానములో జాప్యమును క్షమించుటకు అనుమతించవలెనని, కానీ అదే సమయములో, జాప్యమును ***అపాయకరము కాని విషయముగా భావించుచూ పెరుగుతున్న మానసికత మరియు సమాధాన పరచు విధంగా దాఖలు చేయబడుతున్న వాద*** పత్రములపై ఆంక్షలు పెట్టవల్సియుండునని. సర్వోన్నత న్యాయస్థానము తీర్మానించినది.అందువలన కేసులలో మొత్తము వాస్తవములు మరియు పరిస్థితుల యొక్క సమగ్ర పున: పరిశీలన మరియుఈష భట్టా చర్జీ(పైన పేర్కొన్న) కేసులో సర్వోన్నత న్యాయస్థానము సిద్ధపర్చిన న్యాయ నిర్ణయము రీత్యా,ప్రస్తుత అప్పీలును దాఖలు చేయుటలో, 321 రోజుల జాప్యమునుక్షమించుటకు, దరఖాస్తు దారుడు, చాలినంత కారణమును పేర్కొనలేక పోయినట్లుగా ఈ న్యాయస్థానము యొక్క అభిప్రాయము.

ఆ ప్రకారముగా ఈ దరఖాస్తు కొట్టివేయబడినది.

ఈ దరఖాస్తు కొట్టివేసిన క్రమములో, ఈ అప్పీలు తిరస్కరించబడినది.

______________________

**డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు, న్యాయమూర్తి**

14-08-2018

[1] *2014(1) ఎ.ఎల్.డి.21*